


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 23 జూన్ 2025 పేజీలు - 9


# ఘనంగా వికసిత భారత్ సంకల్ప సభ

● 11ఏళ్ల మోడీ పాలనపై పెద్దఎత్తున పాల్గొన్న కాషాయ శ్రేణులు, అగ్రనేతలు ● ఎంపీ ఈటల ఏడాది పాలనపై ఆకట్టుకున్న ఛాయ చిత్ర ప్రదర్శన ● ప్రతి రోజు పతాక శీర్షికల్లో అవినీతి, కుంభకోణాలు కాంగ్రెస్ పాలనలో , 11ఏళ్ల మోడీ పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదు ● ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ మోడీ 11ఏళ్ల సుపరిపాలన, మల్కాజ్ గిరి ఎంపీగా తన ఏడాది కాలంలో సాధించిన విజయాలను సూచిస్తూ ఈటల రాజేందర్ కంటోన్మెంట్ బోయిన్ పల్లిలోని ఇంపీరియల్ గార్డెన్ లో ఛాయ చిత్ర ప్రదర్శనతో పాటు బారీ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు బీజేపీ అగ్రనేతలు, మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో నుండే కాకుండా నగర వ్యాప్తంగా ఉన్న బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కృషి చేసేవారని ప్రధాని మోదీ ఎప్పుడూ చెబుతుంటారని తెలిపారు. 11 ఏండ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి నేడు ప్రజల ముందు కనిపిస్తున్నదన్నారు. 11ఏళ్ల పాటు పరిపాలించడంతోపాటు మరో 11 ఏళ్లు పరిపాలించేందుకు ప్రజల మద్దతుతో ముందుకు వెళు న్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో మొట్టమొదటి కాంగ్రెస్సేతర ప్రభుత్వం.. నీతి వంతంగా, పారదర్శకంగా, అద్భుత, సమర్థమంతమైన పరిపాలన అందిస్తోందన్నారు. యూపీఏ హయాంలో రోజూ ఏ పేపర్ చూసినా, టీవీ చూసినా పతాక శీర్షకల్లో కాంగ్రెస్ అవినీతి వార్తలు కుంభకోణాలే కనిపించేవని చెప్పారు. ఈ దేశంలో అవినీతి ప్రభుత్వం, కీలు బొమ్మ ప్రభుత్వం ఉండ కూడదని, సమర్థమంతమైన ప్రభుత్వం కావాలని 2014లో దేశ ప్రజలు మోదీ నేతృత్వంలో బీజేపీని గెలి పించారని, ప్రజల ఆకాంక్షలు,

మిగతా 2లో

## ఈ నెల 25 న శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులకు

# మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



చందానగర్, మేజర్ న్యూస్ :ఈ నెల 25 న శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ రోడ్డుకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే రోడ్డు ను రోడ్డు విస్తరణ పనులు పై చేపట్టాల్సిన చర్యల పై చర్చించామని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కితీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు విస్తరణ తో చుట్టు పక్కల కాలనీ వాసులకు

మిగతా 2లో

## అభివృద్ధి పనులు

# ప్రారంభించిన ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివం హిల్స్ కాలనీలో జీహెచ్ఎంసీ ఫండ్స్‌తో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఓపెన్ జిమ్, బోర్ వెల్, పంపుసెట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పరికరాలను కాలనీ వాసులు వినియోగించుకుంటూ, ఆరోగ్యాన్ని, జీవన విధానాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, శివం హిల్స్ కాలనీ అధ్యక్షులు, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


## ఎల్లమ్మ కల్యాణంలో పాత పద్ధతులనే

# అవలంబించాలి



అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో జూలై 1న జరిగే ఎల్లమ్మ కల్యాణంలో పాత పద్ధతులనే అవలంబించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.దేవస్థానంలోని అమ్మవార్లను ఆదివారం దర్శించుకున్న ఆయన అమ్మవారికి సమర్పించనున్న పోచంపల్లి పట్టువస్త్రాలను పద్మశాలి సంఘం జయరాజ్ ఆధ్వర్యంలో మగ్గం పై తయారు చేసే పనులను ప్రారంభించారు .బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ఏర్పాట్లపై దేవాలయ

మిగతా 2లో



# ఘనంగా వికసిత భారత్ సంకల్ప సభ



**మొదటి పేజీ తరువాయి :** ఆశలను పరిగణనలోకి తీసుకొని ఈ 11 ఏండ్లు ప్రధాని మోదీ సుపరిపాలన అందించారని స్పష్టం చేశారు. ఏ పత్రికలో గానీ.. ఏ టీవీ చానల్ లో గానీ గత 11 ఏండ్లలో బీజేపీ ప్రభుత్వానికి సంబంధించి ఒక్క అవినీతి వార్త రాలేదంటే మోదీ పారదర్శక పాలనను అర్థం చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛభారత్ మూత్రశాల నుంచి మొదలు పెడితే చంద్రమండలంలో త్రివర్ణ పతాకం ఎగురవేసే వరకు ప్రతి రంగంలో అద్భుత ప్రగతి సాధించడం జరిగిందని తెలిపారు. నాడు పాకిస్తాన్ ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా దేశంలోని అన్ని నగరాల్లో ఐఎస్ఐ ఏజెంట్లను పెట్టుకునేది. హైదరాబాద్ నగరంలో బీజేపీ నాయకులు సహా, పోలీస్ అధికారులపై తీవ్రవాదులు దాడులు చేశారు. దిల్ సుఖ్ నగర్, గోకుల్ చాట్ సహా నగరంలో మూడు చోట్ల ఉగ్రవాదులు బాంబులు పేల్చారని, పాకిస్తాన్ అనుకుంటే భారత దేశంలో ఏ నగరంలోనైనా బాంబు పేలుళ్లు జరిపేది, ఏమీ చేయలేని పరిస్థితిలో భారతదేశం నష్టాన్ని భరించిందని, ఎన్ని దాడులు జరిగినా ఆనాటి ప్రభుత్వం పాకిస్తాన్ ను ఏమీ చేయలేని దుస్థితిలో ఉండేది పేర్కొన్నారు. మరి ఈరోజు ప్రధాని మోదీ నాయకత్వంలో ఎంత మార్పు వచ్చిందో మనకు తెలుసు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ కావొచ్చు, ఆపరేషన్ సింధూర్ లాంటి సాహసోపేత ఆపరేషన్లు చేపట్టి ఇక్కడున్నది బీజేపీ ప్రభుత్వం, మోదీ ప్రభుత్వం బిడ్డా, అంటూ పాకిస్తాన్ ను చావుబెబ్బ కొట్టామని వెల్లడించారు. ప్రపంచ దేశాలు నివ్వెర పోయేలా భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ ను సక్సెస్ చేశారని చెప్పారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 33 జిల్లాల్లో చాలా తక్కువ సమయంలో 32 జిల్లాల్లో రోడ్లను జాతీయ రోడ్లకు అనుసంధానం చేసిన ఘనత ప్రధాని మోదీది అని కొనియాడారు. తెలంగాణలో లక్షా 50 వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందని 40 రైల్వే స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరించ బడుతున్నాయని వివరించారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగణ, ఒక కుటుంబం బారినపడి ఏ రకంగా బలి అయ్యామో మనకు తెలుసు. ధనికరాష్ట్రంగా మొదలైన తెలంగాణ లక్షల కోట్ల అప్పులపాలైందని, అవినీతి పాలనతో, దోపిడీ, కుంభకోణాలతో, అహంకారంతో, కుటుంబ పాలనతో తెలంగాణను దెబ్బతీశారని బీఆర్ఎస్ పార్టీపై మండి పడ్డారు. కేసీఆర్ ను వద్దనుకొని, సోనియా గాంధీ మాటలు నమ్మి ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేస్తే, ఏడాదిన్నరలోనే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని, మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. అప్పులు ఇచ్చేవారు లేరని, నన్ను నమ్మేవాడు లేడని, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశాడని పరిపాలన చేతగాక హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ రాష్ట్రంలో చేతులెత్తేసిందని అన్నారు. ఈ రాష్ట్రంలో నిజంగా తెలంగాణకు మేలు జరగాలంటే ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే, తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరుల ఆత్మలు శాంతించాలంటే, ప్రధాని మోదీ నేతృత్వంలో బీజేపీతోనే సాధ్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ఎంపీగా నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఈటల రాజేందర్ ను తెలంగాణ బీజేపీ తరపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈటల రాజేందర్ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు, వాటి పేరు మీద జరిగే అవినీతికి వ్యతిరేకం – ఈటల ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మా జిల్లా అధ్యక్షులు, నాయకులు నర్మద, దీపిక, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బీజేపీ అధ్యక్షులు అందరికీ పేరుపేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దగ్గర నుండి మోదీ వరకు సాధించిన విజయాలన్నీ ఎక్సిబిషన్ లో పెట్టామన్నారు. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మోదీతో అనేకసార్లు సమావేశం అయ్యామని గుర్తు చేశారు. జీఎస్టీ అమలు తీరు పరిశీలన కోసం ఆస్ట్రేలియ వెళ్ళామని, వాళ్ళు మా దేశంలో అక్షరాస్యత ఎక్కువ, టాక్స్ ఎక్కువ కడతారు, రాజకీయ చైతన్యం ఉంది మీదగ్గర ఇవేమీ లేదు మీరెలా అమలు చేస్తారు, అమలు చేస్తే మా ప్రభుత్వం కూలిపోయిందని చెప్పారని అన్నారు. మోడీ పవర్ ఓరియెంటెడ్ కంటే పీపుల్ ఓరియెంటెడ్ మనిషి అని మేము చెప్పామని అన్నారు. జీఎస్టీ ని అమలు చేసే దమ్ము కాంగ్రెస్ కి లేకపోతే మోడీ అమలు చేసి చూపించారని వెల్లడించారు. టాక్స్ 73 వేల కోట్లు నుండి 2.40 లక్షల కోట్లకు పెరిగిందని వివరించారు.మోడీ చేతులు ఊపి నాయకుడు కాలేదు చెమటోడ్చి కష్టపడ్డారు. కరోనా సమయంలో పలుదేశాల అధ్యక్షులు కంటతడి పెడితే మోడీ భారత ప్రజలకు ధైర్యం నింపారు. 81 కోట్ల మందికి ఐదు కిలోల బియ్యం పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారని గుర్తు చేశారు. ఆపరేషన్ సింధూర్ తో మన సత్తాచాటారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఖతం పట్టించారని అన్నారు. బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరిపే అవినీతికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. కేసీఆర్ మోడీని అసెంబ్లీ లో పొగిడారని, కళ్ళునెత్తికి ఎక్కిన తర్వాత విమర్శలు చేసారని వెల్లడించారు. సమర్థుడైన నాయకుడు ఉంటే దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది అనేందుకు మోదీ పాలన నిదర్శనం అని పేర్కొన్నారు. డిజిటాల్ ట్రంజక్షన్ లోమనమే నంబర్ 1,భారత్ విశ్వగురు స్థానానికి ఎదిగింది. సౌదీలో కూడా మన వారికోసం దేవాలయం కట్టించారని వివరించారు. జమ్ములో ఒకే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని ఆయన ఆశయాన్ని సాధించిన ఘనత మోదీకే దక్కుతుందని వెల్లడించారు. మల్కాజ్ గిరికి ఎంపీ అయినందుకు గర్వ పడుతున్న.

# ఈ నెల 25 న శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి :** ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. ప్రజలకు కొంత సాంత్వన చేకూరుననీ గాంధీ అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని %ూరాజ% చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. , రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘుపతి రెడ్డి,నాగిరెడ్డి, మహిపాల్, ప్రసాద్, సందీప్ రెడ్డి , కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కల్యాణంలో పాత పద్ధతులనే అవలంబించాలి

**మొదటి పేజీ తరువాయి :** అధికారులను అడిగి తెలుసుకున్నారు.అమ్మవారి కళ్యాణంలో పాల్గొనే దంపతులకు ఇచ్చే టికెట్లను తగ్గిస్తున్నారని,దాతలకు ఇచ్చే పాస్ లను తగ్గిస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులను ఈ విషయమై ప్రశ్నించారు.కొత్త విధానాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని,పాత పద్ధతులనే అవలంభించాలని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అమ్మవారి కళ్యాణానికి వచ్చే వారి సంఖ్య కూడా ప్రతి ఏటా పెరుగుతుందని తెలిపారు.లక్షలాదిగా వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి కోటి రూపాయల విరాళం అందజే యడం పట్ల ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ కి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఆ నిధులను ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి వచ్చే వడ్డీ తో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆలయ అధికారు లకు సూచించారు.బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి జులై 2 వ తేదీన పాత బస్తీకి చెందిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్య ంలో బంగారు బోనం సమర్పిస్తారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. సుమారు 500 మంది వివిధ దేవాలయాలకు చెందిన కమిటీ ప్రతినిధులు అమ్మవారికి బోనం సమర్పించే కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయి బాబా గౌడ్,ఈఓ మహేందర్ గౌడ్, సూపరి ంటెండెంట్ హైమవతి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు,నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, బలరాం, శ్రీనివాస్ గౌడ్, వనం శ్రీనివాస్,రాజేష్ ముదిరాజ్,జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

★ఉదయం 10 నుంచి 1 గంట వరకు మల్కారం నుంచి సీఆర్ఫిఎప్ వరకు

★ 2 నుంచి 5 గంటల వరకు సేవాలాల్‌తండ నుంచి గ బ్బీలాల్‌పేట డంపింగ్‌యార్డు వరకు సరఫరా నిలిపివేత



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః 11 కేవి ఫీడర్ విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని బాలా జీనగర్, చెన్నాపూర్ ఫీడర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జవహర్‌నగర్ విద్యుత్ ఉపకేంద్రం ఏఈ సాంభశివరావు తెలిపారు. సోమవారం ఉదయం చెన్నాపుర్ ఫీడర్‌లోని సీఆర్‌పిఎప్, అరుందతి నగర్, మల్లేగుడ, ఫరానగర్, ఫరూక్ బస్తీ, మల్కారం, గోశాల, డంపింగ్ యార్డు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, బాలాజీనగర్‌లోని డెంటల్ కళాశాల ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సేవాలాల్‌తండ, భగత్‌సింగ్ కాలని, గబ్బీలాల్‌పేట, శాంతినగర్, రాజీవ్‌గాంధీ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు చెప్పారు. వినియోగ దారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# కాపు సంఘం చైతన్య శ్రీకి నగదు పురస్కారం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గౌరవించేందుకు సికింద్రాబాద్ కాపు సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు పురస్కారాలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సీతాఫలమండికి చెందిన విద్యారిథని గాజుల చైతన్య శ్రీ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 454 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంఘం నగదు పురస్కారం అందజేసి సత్కరించింది. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినందుకు సంఘానికి చైతన్య శ్రీ తల్లిదండ్రులు చంద్రశేఖర్, సంగీత, తమ్ముడు ఉదయ్ తేజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బౌద్ధనగర్ డివిజన్‌లో ఫాగింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీస్ కార్యాలయంలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంది నారాయణ, జగన్, పాకసాయి, సాయి యాదవ్, కుమార్, మల్లేష్, లత, ఫారిద, జయశ్రీ, ఎ.ఈ. సునీత, సూపర్‌వైజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుసమస్యలపై...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సావిత్రీబాయిఫూలే సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బెల్లం మాధవి(తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్) ఢిల్లీలో కల్సారు. రైతుల సమస్యలపై చర్చించారు ఆమె. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు బెల్లం మాధవి తెలిపారు.

# చిక్కుల్లో సమాచార హక్కు చట్టం

## వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం ప్రస్తుతం చిక్కుల్లో ఉన్నదని, దీని అమలులో ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఆర్టిఐ సాధన కమిటీ సభ్యులు హాజరై భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేంధర్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ కిఫ్ఫాయాత్ అలీ, ఎన్ దిలీప్ రావ్, గోపీనాథ్ కట్టెకోల, చింతల క్రిష్ణ, వై కార్తీక్ రెడ్డి, బి లక్ష్మణ్, ఆర్ లక్ష్మణ్, వి గణేష్, వి శ్రవణ్ కుమార్, రామకృష్ణ, అశోక్,33 జిల్లాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన యోగా ఉత్సవాలు ఆరోగ్యంపై కొత్త చైతన్యాన్ని రేకెత్తించాయి. విద్యార్థులకు మానసిక, శారీరక వికాసానికి యోగా ఎంత అవసరమో ప్రత్యక్షంగా చూపించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ "ఈ ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిత్యం ఒత్తిడిలో ఉన్నారు. ఈ ఒత్తిడిని తగ్గించి విద్యలో ఏకాగ్రత పెంచే శక్తి యోగాలో ఉంది. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే, శారీరక దృఢత్వంతోపాటు మానసిక సమతుల్యతను పొందగలడు. యోగా వల్ల పిల్లలు ఆనందంగా, ఉత్సాహంగా చదువు వైపు దృష్టి పెట్టగలుగుతారు" అని అన్నారు. వైద్య పరంగా కూడా యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగాసనాల ప్రాముఖ్యతను వివరించారు. ఉదయం ప్రార్థన అనంతరం నిర్వహించిన యోగాసన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. చిన్నారులు చేసిన సూర్యనమస్కారాలు , భుజంగాసనాలు, శవాసనాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఆసనాల ప్రదర్శన ద్వారా పిల్లలలోని దృఢ సంకల్పశక్తి, పట్టుదల స్పష్టంగా కనిపించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పిల్లలకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలపై విపులంగా వివరించారు. యోగా వల్ల శ్వాస ప్రక్రియ మెరుగవ్వడం ద్వారా మెదడుకు తగిన ఆక్సిజన్ లభించడం, ఒత్తిడి తగ్గడం, హార్మోన్ల సమతుల్యత నెలకొనడం వంటివి విద్యలో ఉన్నతిని తీసుకురావచ్చని తెలియజేశారు. ఈ వేడుకల్లో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, ఏవో రామరాజు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణమంతా సానుకూలతతో కళకళలాడింది. చివరగా యోగా సాధనను ప్రతిరోజూ జీవితంలో భాగంగా మార్చుకోవాలనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు.



## మహిళల కోసం బైక్ శిక్షణ శిబిరం ఆర్‌బీ ఫర్ ఉమెన్"11వ ఎడిషన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ మోటార్ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "ఆర్ బీ ఫర్ ఉమెన్" కార్యక్రమం హైదరాబాద్‌లో మూడు సార్లు విజయవంతంగా నిర్వహించబడింది. రాయల్ బ్రదర్స్ సంస్థ, జపాన్‌కు చెందిన యమహా అనుబంధ సంస్థ మోటో బిజినెస్ సర్వీస్ ఇండియా (ఎంబీఎస్ఐ) సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం 11వ ఎడిషన్‌లోకి అడుగుపెట్టింది. నగరంలోని హాస్టెన్ గో కార్టింగ్ జోన్‌లో నిర్వహించిన ఈ ప్రత్యేక వర్క్‌షాప్‌లో 120 మందికి పైగా మహిళలు మోటార్ సైకిళ్లు, స్కూటర్ల నడపడం నేర్చుకున్నారు. మహిళలకు వ్యక్తిగత స్వాతంత్ర్యంతో పాటు, రహదారులపై సురక్షితంగా ప్రయాణించే నైపుణ్యాన్ని అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఇప్పటికే దేశవ్యాప్తంగా 600 మందికి పైగా మహిళలకు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాయల్ బ్రదర్స్ సీఈఓ అభిషేక్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... "టూ వీలర్ మోబిలిటీ ద్వారా మహిళలకు సాధికారత కల్పించడమే మా దార్శనికత. రైడింగ్ అనేది కేవలం నైపుణ్యం కాదు, ఇది ఆత్మవిశ్వాసానికి మార్గం" అని తెలిపారు. ఎంబీఎస్ఐ మేనేజింగ్ డైరెక్టర్ నకావో హిరోషి మాట్లాడుతూ..."భారతదేశవ్యాప్తంగా సుస్థిర మొబిలిటీ పరిష్కారాలను అందించడం, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం మా లక్ష్యం. రాయల్ బ్రదర్స్‌తో భాగస్వామ్యం ద్వారా మహిళల జీవితాలలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం" అన్నారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారతకు వేదికగా మారింది. రైడింగ్ ద్వారా నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛను అందించి, వారు తమ కుటుంబాలకు, సమాజానికి ఆదర్శంగా నిలిచేలా చేస్తోంది. ఇలా "ఆర్ బీ ఫర్ ఉమెన్" కార్యక్రమం... మహిళల సాధికారతకు చైతన్యంగా, సమాజంలో సానుకూల మార్పుకు ఆవిష్కరణగా నిలుస్తోంది.

## ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ పాదముద్ర ని తెలంగాణాలో ఆధునిక సోలార్ ఉత్పత్తి రేంజ్ తో విస్తరించింది

హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఈస్ట్ మ్యాన్ ఆటో మరియు పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకి సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్ర ని తెలంగాణా వరకు శక్తివంతమైన లైన్ అప్ మరియు అత్యధిక పనితీరు తో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన మరియు నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్ కి సమాధానం గా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్ లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్ లు, లీడ్ యాసిడ్ మరియు లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్ ని అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్ మరియు పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు.

ఈస్ట్మాన్ యొక్క ఇన్వెర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ని ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీ ని గ్రిడ్ కి తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. అలా అది ఎలెక్ట్రిసిటీ బిల్స్ ని బాగా తగ్గిస్తుంది మరియు పచ్చని శక్తి యొక్క వాడుక కి మద్దతు ఇస్తుంది.తెలంగాణా దాని సోలార్ ఎనర్జీ ఉత్పత్తి ని వేగవంతం చేస్తున్నందున ఈస్ట్ మ్యాన్ యొక్క మెరుగైన సోలార్ పరిష్కారాలు ముఖ్యంగా రిలయన్స్ యొక్క మెరుగైన శక్తి పరిష్కారాలను తగ్గించాలని అనుకుంటుంది మరియు అది రాష్ట్రం యొక్క శుభ్రమైన సోలార్ ఎనర్జీ గమ్యాలకు తోడ్పడుతుంది.

హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, ఖమ్మం మరియు నిజామాబాద్ లాంటి ముఖ్యమైన మార్కెట్ లలో ఇది బాగా విస్తరిస్తూ దాని ఉనికిని చాటుకుంటుంది. ఈస్ట్ మ్యాన్ అన్ని సోలార్ ఎనర్జీ ఉత్పత్తులను తెలివైన డీలర్ నెట్వర్క్ ద్వారా చూడవచ్చు. ఈ ఒక్క పరిష్కారం మన అన్ని సోలార్ ఎనర్జీ అవసరాలను నివృత్తి చేస్తుంది. దానితో పాటు టెక్నికల్ మద్దతు ని మరియు అమ్మకం తరువాత మంచి సేవలను అందిస్తూ సిటీ మరియు పల్లెలకు మన్నికైన సేవలను అందిస్తుంది.

## 'దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సివిల్‌సప్లైస్ రిటైర్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో సంస్థ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. 20మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. నేత ఎన్. ప్రసాదరావు నేతృత్వంలో ఎం. దామోదర్‌రెడ్డి, ఎన్. శ్రీనివాసాచారి, వై. ప్రవీణ్‌కుమార్,రాములు, సురేశ్‌కుమార్,వెంకట్రావు ,పీకేరావు,అబ్బయ్య త దితరులు పాల్గొన్నారు. రిటైర్ట్ ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై జనరల్‌బాడీ సమావేశం చర్చించింది. ఈడబ్ల్యూఎఫ్,రేషన్ కార్డ్సు,ఫ్యునర్ ఛార్జీలు..తదితర అంశాలపై చర్చించారు. ప్రధాని నరే ంద్రమోడి తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస పెన్షన్ నెలకు రూ. 7500 ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలు, అనారోగ్యసమస్యలతో రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.



బాలలకు సత్కారం :సిద్దేంద్ర ఆర్ట్ అకాడమీ కార్యాలయంలో నెలవారి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈసారి జరిగిన కార్యక్రమాల్లో కళాకారులను హాజరైన అతిథులుజయబాబు, రాజు,డా. దేవసేన, రేణుకాప్రభాకర్,అంజనీదేవి బాలలను అభినందించి సత్కరించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలి దివస్.. ఒక సమైక్య దేశ స్మృతి!

**-డాక్టర్ దాసి నాగరాజు**



కొంపల్లి, మేజర్ న్యూస్: భారతదేశ చరిత్రలో దేశభక్తి, ధైర్యం, త్యాగం అంటే గుర్తు వచ్చేది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ. ఆయన ఒక గొప్ప విద్యావేత్త, రాజకీయ నాయకుడు, రాజనీతిలో ఉత్తమ విలువలకు నిలువెత్తు నిదర్శనం. ప్రతి సంవత్సరం జూన్ 23న ఆయన బలిదాన దినోత్సవం (బలి దివస్)గా పాటించబడుతుంది. ఇది ఆయన ఆత్మత్యాగానికి, దేశం కోసం చేసిన పోరాటానికి నివాళిగా జరుపుకుంటారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న కలకత్తాలో జన్మించారు. ఆయన తన విద్యా జీవితం అత్యంత ప్రతిభావంతంగా కొనసాగించి, 33వ ఏట కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ చాన్సలర్‌గా నియమితులయ్యారు. భారత రాజకీయం వైపు అడుగులు వేసి, స్వరాజ్య పోరాటంలో భాగమయ్యారు. ప్రారంభంలో కాంగ్రెస్‌లో ఉన్న ఆయన, తరువాత హిందూ మహాసభ అధ్యక్షుడిగా పనిచేశారు. స్వాతంత్ర్యం అనంతరం, జవహర్‌లాల్ నెహ్రూ పాలనను వ్యతిరేకిస్తూ, దేశంలో నిజమైన జాతీయతా భావాన్ని నిలుపుకోవడానికి భారతీయ జనసంఘ్ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ పార్టీనే భవిష్యత్తులో 1980 లో భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించింది. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశానికి ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాన మంత్రి, ఒకే జెండా ఉండాలని గట్టి నమ్మకం కలిగినవాడు. అప్పట్లో జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి (ఆర్టికల్ 370) ఉండటం ఆయనకు అసహ్యం కలిగింది. "దేశంలో రెండు విధానాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు" అంటూ ఉద్యమం ప్రారంభించారు. ఆర్టికల్ 370 ప్రకారం జమ్ము కాశ్మీర్ కి వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. 1948లో ఆయన జమ్ము కాశ్మీర్‌కు అనుమతి లేకుండా ప్రవేశించగా, ఆయనను అరెస్టు చేశారు. అనుమానాస్పద పరిస్థితుల్లో ఆయన 1953 జూన్ 23న జైల్లో మరణించారు. ఇది దేశం కోసం జరిగిన త్యాగంగా భావించబడుతుంది. ఈ రోజు ఆయన ధైర్యాన్ని, త్యాగాన్ని, దేశ భక్తిని స్మరించుకునే రోజు. జాతీయ ఏకత్వానికి ఆయన ఇచ్చిన ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవాలి. ఆయన శక్తివంతమైన సందేశం.. దేశం ఒక్కటే..., అది విడగొట్టబడకూడదు.. అన్నది ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలవాలి. ఆయన బలిదానం వల్లే భారతదేశం గర్వించగలిగే సమైక్యత కలిగి స్థిరపడింది. ప్రతి భారతీయుడూ ఈ బలి దివస్ నాడు ఆయన త్యాగాన్ని స్మరించి, దేశానికి ఏకతా, సమగ్రతను కాపాడే బాధ్యతగా భావించాలి. దేశ సమైక్యత కోసం ప్రాణాలు అర్పించిన మహానీయుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ.. వారికి శత కోటి వందనాలు. ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్! జై భారత్.. జయహో భారత్!

# కార్పొరేటర్ శ్రవణ్ నీకు దమ్ముంటే సొంత డబ్బులతో సేవ చేయి

## మహనీయుల విగ్రహాల ఏర్పాటు అడ్డుకుంటే గుణపాఠం చెబుతాం : మహేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ పై బహుజన మహనీయుల విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటే సహించేది లేదని, మల్కాజిగిరిలో బీసీలు, దళితు లు అందరం ఏకమై కార్పొరేటర్ శ్రవణ్ కు తగిన సమయంలో, తగిన రీతిలో గుణపాఠం చెబుతామని బిఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు దూలం మహేష్ గౌడ్ హెచ్చరించారు. సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, శ్రీకృష్ణ స్వామి ముదిరాజ్, గద్దర్, సర్వాయి పాపన్న గౌడ్ తదితర మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవలే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గ్రేటర్ కమిషనర్ ఆర్ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పిం చగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆ మహానుభావు ల విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం గర్హనీయమన్నారు. కార్పొరేటర్ శ్రవణ్ బిసి ల ఓట్లతో గెలిచి ఇప్పుడు బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించడం, మహనీయుల విగ్రహాలను అడ్డుకుండటం హేయమైన చర్య అన్నారు. అగ్రకుల అహం కారంతో వ్యవహరిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్, నీకు నిజంగా దమ్ముంటే ప్రజలకు సేవ చేయాలి. సొంత డబ్బులు వెచ్చించి మహనీయులు విగ్రహాలను ఏర్పాటు చేసి నీ చిత్తశుద్ధి చాటు కోవాలి గాని, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేయిస్తున్న మహనీయులు విగ్రహాలను అడ్డుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. నీవు బిసిల పట్ల ఎంత వివక్ష చూపుతున్నా రో దీంతో అర్థమవుతుందన్నారు. బిసిలతో పెట్టుకున్న వాడు ఎవడూ రాజకీయంగా ఎదిగినట్టు చరిత్రలో లేదన్నారు. శ్రవణ్ ఇకనైనా నీ పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే రాజకీయంగా నీకు భవిష్యత్ ఉండదని హెచ్చరించారు.మల్కాజిగిరిలో పార్టీలక తీతంగా బీసీలు ఏకం కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిలు శాసించే స్థాయికి ఎదగాలని దూలం.మహేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# స్త్రీ సాధికారత తోనే దేశ పురోగమనం

- అటల్ బిహారీ వాజ్పేయి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య కిషన్ రెడ్డి
- మహిళా సేన సేవా సమితి ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ప్రారంభం






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్త్రీ సాధికారకతోనే దేశ పురోగమనం సాధ్యమవుతుందని అటల్ బిహారీ వాజ్పేయి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కావ్య కిషన్ రెడ్డి అన్నారు. బిజెపి పాలనలో ప్రధాని మోడీ మహిళల అభివృద్ధికి చేస్తున్న కృషి వెలకట్టలేనిదని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం అబిడ్స్ లోని జయ ఇంటర్నేషనల్ హోటల్లో ఎగ్జిబిషన్ ఫర్ లేడీస్ ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని మహిళా సేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు సంధ్య లక్ష్మి , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కవిత ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కావ్య కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, బీసీ కమిషన్ మాజి చైర్మన్ వకుళ భరణం కృష్ణమోహన్, మిస్ ఆసియా సుధా జైన్ లతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం అతిథులు, నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.. మహిళలు ఇంటి వద్ద తయారుచేసిన వివిధ ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్లో పెట్టడం సంతోషకరమన్నారు. ఇవి వారి ఉత్పత్తులకు వేదికలుగా నిలుస్తాయని కొని ఆడారు. ప్రతి ఒక్క మహిళ తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల అభివృద్ధి కోసం మహిళా సమృద్ధి, 33% రిజర్వేషన్లు తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం ఎగ్జిబిషన్లోని వివిధ రకాల వంటకాలు, చేతితో తయారుచేసిన ఎంబ్రాయిడింగ్ దుస్తులు, వెదురు బుట్టలు, ఆరోగ్యానికి సంబంధించిన ఉత్పత్తులు, వివిధ రకాల కాస్మోటిక్ ఉపకారణాలు, రకరకాల రుచులతో తయారు చేసిన వంటకాలను నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ప్రతి ఒక్కరిని ఆసక్తిగా వారి ఉత్పత్తులపై ప్రశ్నించి, వ్యాపార అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించి, గుర్తుగా మెమొంటూ లను అందజేశారు. ఈ ఎగ్జిబిషన్ నేటి నుంచి మూడు రోజులపాటు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు సంధ్యా లక్ష్మి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బీసీ దళ్ చైర్మన్ కుమార స్వామి దుంద్ర, నటుడు డాక్టర్ పవన్ కుమార్, అనిత, పవన్, స్టాల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్య భద్రతకు అనుగుణంగా ఓపెన్ జిమ్స్ ఏర్పాటు




హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఫిట్నెస్పై అవగాహన పెంచే లక్ష్యంగా ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీలో రూ.8.15 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. శివ హిల్స్ కాలనీలో రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్, రూ.2.50 లక్షలతో పవర్ బోర్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు జైపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్వామి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాధవ రెడ్డి, మోహన్ రెడ్డి, సుధాకర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట్‌లోని డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో యాంటీ డ్రగ్స్ ఆవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ నార్కోటిక్స్ ఏన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యాంటీ–డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం శనివారం బౌకంపేట్‌లోని డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నార్కొటిక్స్ ఏన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ జి. ఎస్. డేనియల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా విద్యార్థులందరిచేత డ్రగ్ మహామ్మారిని పారద్రోలుదామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రైనా భట్, సీనియర్ హెడ్‌మిస్ట్రెస్ షర్మిల గణపతి,సబ్ ఇన్‌స్పెక్టర్ సి. వేంకటరాములు,కానిస్టేబుల్ మహ్మద్ ఇమ్రాన్‌తోపాటు వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నకిలీ జాబ్ రాకెట్ గ్యాంగ్‌ను పట్టుకున్న నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమాయకులకు వీసాలు ,జాబ్‌లను ఇప్పిస్తామంటూ నమ్మించి మోసగించిన ఘరానా గ్యాంగ్‌ను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 9 పాస్ పోర్టులు,రెండు సెల్‌ఫోన్లు,వీసా కాపీలను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....నసీమ్ భాను,సయ్యద్ అదిల్,ఫాతీమా,రేఖలుకల్సి సులభంగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులను న మ్మించి మోసం చేసేందుకుగాను విదేశీ వీసాలు,జాబ్స్‌లను ఇప్పిస్తామంటూ అమాయకలను నమ్మించి మోసగించేందుకు తగిన పథకాన్ని రచించారు. ఇందుకుగాను వీర ంతా మొదట కన్‌సల్‌టెన్సీ సెంటర్‌ను ప్రారంభించి, మోసాలకు పాల్పడడం ప్రారంభించారు. అంతేగాక,వీరు సోషల్ మీడియా,ఫేస్‌బుక్‌ల్లో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇవ్వడంతో, నిరుద్యోగులు వారి ప్రకటనలకు ఆకర్షితులై,చివరికి నిండా వీరి చేతిలో మోసపోవడంతో, మోసపోయిన బాధితులు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో,టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి బాధితులను మోసగించిన వారిమీద పూర్తి నిఘాను ఉంచి,ధర్యాప్తు చేపట్టినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. సౌత్ జోన్ టీమ్ పోలీసులు ప్రత్యేకంగా లాలాగూడ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించగా, ఈ దాడుల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని,వీరివద్దనుంచి పాస్ పోర్టులు,సెల్‌ఫోన్లు,వీసా కాపీలను స్వాధీనం చేనసుకుని,విచారణ నిమిత్తం వారిని లాలాగూడ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. తప్పించుకుని తిరుగుతున్న వారికోసం తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడి కేసులో సౌత్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘువేంద్ర,ఎస్.ఐ.లు ఎం.మహేష్,కె.నర్సింహులు,సంజుజ్ జమా,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్‌తోపాటు సౌత్ జోన్ టీమ్,లాలాగూడ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

## జీహెచ్ఎంసీలో భారీగా బదిలీలు

చార్మినార్, మేజర్ న్యూస్: అవినీతి ఆరోపణల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషర్ ఆర్.వి.కర్ణన్ పలువురు టౌన్ ప్లానింగ్ అధికార్లను బదిలీ చేశారు. బల్దియా పరిధిలో మొత్తంగా 27 మంది టౌన్ ప్లానింగ్ అధికారుల బదిలీచేశారు. పలువురిపై అవినీతి ఆరోపణలు, పలు అధికార్ల పనితీరు కారణంగా బదిలీలు చేపట్టారు. రైట్ రూట్ జాన్ తానై అన్న టైటిల్ తో టౌన్ ప్లానింగ్ అధికార్ల అవినీతిపై సూర్యలో ఈ నెల అనగా జూన్ 20వ తేదీన ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెసిందే. ఇలా అవినీతి ఆరోపణలు టౌన్ ప్లానింగ్ అధికార్లపై రావడంతో పలువురు అధికార్లను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ బదిలీచేశారు.

## శ్రీ పైన్నీరు ముత్యాలమ్మ దేవాలయంనూతన కమిటీ ఎన్నిక చైర్మన్ గా దోరేటి ఆనంద్ గుప్తా



చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాడ మాసం బోనాల జాతరను పురస్కరించుకొని దూద్ బౌలి శ్రీ పైన్నీరు ముత్యాలమ్మ దేవాలయం చైర్మన్ గా దోరేటి ఆనంద్ గుప్తా .ప్రధాన కార్యదర్శిగా నర్సింహారావు ముదిరాజ్ నియమితులయ్యారు ఆదివారం దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వెంకటాచలం ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా శ్రీనివాసచారి . సుధాకర్ గుప్తా కొక్కల సత్యం. ఆర్గనైజేషన్ సెక్రటరీగా ప్రమోద్ కుమార్. కార్యదర్శిలుగా టి శ్రీధర్ గౌడ్. ఏ మనీష్ గౌడ్ లు కోశాధికారిగా బుస సంతోష్ గుప్తా . ముఖ్య సలహాదారులుగా బాలకిషన్ ముదిరాజ్, వరకాల యాదగిరి, కల్వపూరి శ్రవణ్ కుమార్. ఆహ్వాన కమిటీ చైర్మన్లుగా పులిపాటి రాజేష్ అక్కల అజయ్ కుమార్ లతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్గా నియమితులైన దోరేటి ఆనంద్ గుప్త మాట్లాడుతూ ఉమ్మడి దేవాలయ ఊరేగింపు కమిటీలో సభ్యత్వం కలిగిన శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తన వంతుల కృషి చేస్తానని ఆయన తెలిపారు జూలై 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సంప్రదాయ శైలిలో 'సఖి లైఫ్ స్టైల్' ఎగ్జిబిషన్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో ఈరోజు ప్రారంభమైన "సఖి లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్" ఎంతో వైభవంగా సాగుతోంది. ఈ ఎగ్జిబిషన్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ప్రీతి రెడ్డి (వైస్ ఛాన్సలర్ విశ్వ విద్యాపీఠ్ డీమ్డ్ టు యూనివర్సిటీ) సందడి చేశారు. మహిళల స్వయం ఉపాధికి మార్గం చూపేలా, 100కు పైగా స్టాల్స్‌తో ఈ ఎగ్జిబిషన్ నిర్వహణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సి వాణి, ఇందు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో జ్యువెలరీ, ఆర్ట్ వస్తువులు, కలంకారీ, సంప్రదాయ చేనేత పట్టు చీరెలు వంటి ఎన్నో ఆకర్షణీయ అంశాలు ప్రదర్శనకు ఉంచారు. చేతివృత్తుల ప్రాధాన్యతను చాటుతూ ఎన్నో రంగాలలో మహిళలు పాల్గొనడం గమనార్హం. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ "ఒక్కొక్క మహిళ మరో మహిళకు ప్రేరణగా నిలవాలి. ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న ప్రతి స్టాల్ యజమానిని అభినందిస్తున్నాను. మహిళలు డాక్టర్లు, ఇంజనీర్లు, పైలెట్లు, పొలిటికల్ లీడర్లు, బిజినెస్ ఎంట్రప్రెన్యూర్లుగా ఎదుగుతున్నారు. ఈ తరహా ప్రదర్శనలు మహిళల్లో స్వయం ఉపాధికి అవకాశాలు కల్పిస్తూ ఉత్సాహాన్నిచ్చే వేదికలుగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. సహృదయంగా సాగుతున్న ఈ కార్యక్రమం ఆదివారం వరకూ కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## క్యాన్సర్ చికిత్సలో 25 వసంతాలు పూర్తి చేసుకొనున్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో ఘనంగా రజతోత్సవాలు

- ముఖ్య అతిథిగా, తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్టు దేవ్ వర్మ
- హాస్పిటల్ అందిస్తున్న సేవలను ప్రశంసూ భవిష్యత్తులోనూ విజయపథాన సాగాలని ఆకాంక్షించిన అతిథులు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ క్యాన్సర్ చికిత్సలో 25 వసంతాలు పూర్తి చేసుకోనున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ నేడు రజతోత్సవ వేడుకలు నిర్వహించుకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని సంస్థ ఏడాది పాటూ పలు ప్రత్యేక కార్యక్రమాలకు నేడు స్వీకారం చుట్టుంది. ఈ కార్యక్రమాలలో హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ పైలాన్ ను చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కార కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణతో పాటూ శ్రీభరత్ మతుకుమల్లి. ట్రస్టు బోర్డు, జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, హాస్పిటల్ యజమాన్యం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తన అభిమానులైన పుచ్చకాయల చంద్రమోళి, నటరత్న కళామందిర్, కాకినాడ తో పాటూ బొప్పన ప్రవీణ్ కుమార్, పాలేటి రవి చంద్రకుమార్, ప్రొద్దుటూరుకు చెందిన ఆర్ యస్ శైలజ మరియు కాకినాడకు చెందిన తురగా సూర్యారావులు అందించిన విరాళాలను స్వీకరించారు. వారితో కలసి ఫోటో దిగారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధిలో స్వర్గీయ డా. పోలవరపు తులసీదేవి, స్వర్గీయ కోడెల శివప్రసాదరావు, నారా చంద్రబాబు నాయుడు, టాటా సొరాబ్జీ ట్రస్టు లాంటి ఎందరో దాతలు సేవా దృక్పథంతో ఇచ్చిన విరాళాల ద్వారా అందించిన సహాయసహకారములుతో హాస్పిటల్ నేడు దిగ్విజయంగా 25 సంవత్సరములు పూర్తి చేసుకొంటుందన్నారు. 2000 వ సంవత్సరములో ప్రారంభమైన ఈ హాస్పిటల్ నేడు భారత దేశంలోనే అత్యున్నత శ్రేణి హాస్పిటల్ గా రూపాంతరం చెందిందన్నారు. తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఎన్నో ఛాలెంజింగ్ కేసులకు చికిత్స అందించి వారి జీవితాలలో వెలుగునింపామని అదే మా అమ్మగారి కోరిక దానిని పూర్తి చేయగలుగుతుండడం గర్వకారణమని చెప్పారు. ఇందుకు సహకరించిన రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, దాతలందరికీ ధన్యవాదములు తెలియజేశారు. వచ్చే సంవత్సరం ఇదే రోజున రజతోత్సవ ముగింపు వేడుకలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా జిష్టుదేవ్ వర్మ తెలంగాణా గవర్నర్ మరియు విశిష్ట అతిథి అయిన దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ మంత్రి, తెలంగాణా ప్రభుత్వం వారు హాస్పిటల్ ఆవరణకు చేరుకొని ముందుగా సంస్థ ఆవరణలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు స్వర్గీయ బసవతారకం గార్ల విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. తదుపరి దేశంలోనే మొట్ట మొదటి సారిగా హాస్పిటల్ లోనే ఏర్పాటు చేసిన అత్యాధునిక లీనియర్ యాక్సిలేటర్ అనే రేడియోథెరపీ యంత్రాన్ని జిష్టు దేవ్ వర్మ, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంతో ఆదునిక రేడియో థెరపీ యంత్రం గురించి వైద్యులు గవర్నర్ కు వివరించారు. అనంతరం హాస్పిటల్ కు వచ్చే రోగులకు సంబంధించిన గుండె సంబంధిత పరీక్షలు, చికిత్స అందించడానికి ఏర్పాటు చేసిన ఆధునిక క్యాత్ ల్యాబ్ ను శ్రీ దామోదర్ రాజనర్సింహ, ఆరోగ్య శాఖ మంత్రి, తెలంగాణా ప్రభుత్వం వారు ప్రారంభించారు. ఇలా కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని రోగులకు అందుబాటులోనికి తీసుకొని వచ్చిన తర్వాత ఆహూతులు ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకలకు హాజరైనారు. జాతీయ గీతాలాపన అనంచకం సాంప్రదాయ జ్యోతి ప్రజ్వళన తో 25 సంవత్సరముల వేడుకలు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన ఆహూతులకు జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, వారు స్వాగతం పలుకుతూ హాస్పిటల్ సాధించిన ప్రగతి, సంస్థ యొక్క ఉద్దేశ్యాలు మరియు లక్ష్యాలు వివరించారు.అనంతరం నందమూరి బాలకృష్ణ, మాట్లాడుతూ ముందుగా తనకు జన్మనివ్వడమే కాకుండా వారి ప్రతిరూపంగా నిలిపడంతో పాటూ ఒక మంచి లక్ష్యాన్ని తన ముందుంచిన వారికి ధన్యవాదములు తెలియజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన గౌరవనీయులైన గవర్నర్ మరియు తెలంగాణా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దామోదర రాజనర్సింహ పేరుతో సినిమా తీయాలన్న కోరికను బాలకృష్ణ వెల్లడించి సభికులను నవ్వించారు. హాస్పిటల్ లక్ష్యాలను వివరిస్తూ సంస్థ పూర్తిగా లాభాపేక్ష లేకుండా రోగి ఎవరు, ఎక్కడి నుండి వచ్చారనే భేదాలు చూపించకుండా క్యాన్సర్ రోగంతో హాస్పిటల్ కు వచ్చిన వారికి చికిత్స అందించే దిశగా సంస్థ పని చేస్తోందని వివరించారు. 110 బెడ్ లతో ప్రారంభమైన సంస్థ నేడు 700 కు పైగా పడకలకు విస్తరించడం జరిగిందని చెప్పారు. త్వరలోనే ఆంద్ర ప్రదేశ్ లో కూడా వెయ్యి పడకల హాస్పిటల్ నిర్మాణానికి స్వీకారం చుట్టామని త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. హాస్పిటల్ అభివృద్ధి రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రేసు ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోందని కృతజ్ఞతలు తెలియ జేశారు. నేడు హాస్పిటల్ ఈ స్థాయికి చేరుకో వడానికి కారణమైన వైద్యులు, సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 65సినీగీతాలాపన : రవిమన్యు




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సుస్వర సుగుణ కళాభారతి స్వచ్ఛంధ సేవా సాంస్కృతిక సంస్థ,డా.రవిమన్యు ఆర్ట్స్ ఆధ్వర్యంలో చంద్రమౌనేష్ జయంతి ని పురస్కరించుకుని ఏకగళ గాయకుడు రవిమన్యు 65 సినీగీతాలాపన కార్యక్రమం ప్రయోగాత్మకంగా చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించారు.రామలక్ష్మి,నిషిజ రమణి,పత్తిపాక రేవతి,శరత్యాక్షిత, శ్రీరాణి,శశిరేఖ,రామచంద్ర,ఆర్.వేణుమాస్టర్ పాటలను ఆలపించారు. అఖిల రాజేశ్,వెంకట్రావు,దైవజ్ఞశర్మ,డా.మల్లెపూల వెంకట రమణ,వినోద్,నాగేందర్ అతిథులుగా పాల్గొన్నారు.గాంధీ వ్యాఖ్యాత గా వ్యహరించారు. లక్ష్మణ్ పాల్గొన్నారు.నృత్యగురువు కే.రాధిక శిష్యబృందం-మధుమిత, బి.సుప్రియ, డి.మహతి,బి.అనూషల సంప్రదాయ నృత్యాలు అలరించాయి.

## శ్రీనటరాజ గాన కళావేదిక పాటల విభావరి 30న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో సంగీత గురువు శారద పుట్టినరోజు వేడుకలు ఈనెల 30న త్యాగరాయగానసభలో నిర్వహించనున్నారు. ఈమేరకు కళావేదిక అధ్యక్షులు కొప్పరపు వెంకటరావు (రిటైర్డ్ డీఎం సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్) ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.పుటి టనరోజే పండుగే అందరికి-శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహించనున్నారు.వెంకట్రావు తో పాటు పాటలు పాడేవారు వీరే-సుబ్బిరెడ్డి,జవహర్ డోల,గోపాల్,ఆర్. రామ్మూర్తి,చ ందు,రఘునాథశర్మ,రాజేశ్‌రెడ్డి,బీబీకే మారుతీరావు,జి. రామకృష్ణ, డి.వేణుగోపాల్,ఎస్.అనురాధ,భువనరాధారాణి, డి.లక్ష్మీగోపాల్, సిరి,సుజాత, వెంకటరమణలు పాటలను ఆలపిస్తారు.కళావీఎస్ జనార్ధనమూర్తి,డా.మల్లెపూల వెంకటరమణ, యస్ యస్ చంద్రశేఖర్ అతిథులుగా పాల్గొంటున్నారు. ఉదయ్‌కుమార్ ట్రాక్స్ సహకారాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాయని శారదకు ఆత్మీయ సత్కారం ఉంటుందని కొప్పరపు వెంకటరావు తెలిపారు. ఇది సంస్థ 75వ కార్యక్రమమని ఆయన తెలిపారు.

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సంకల్ప సభకు తరలిన బిఎన్‌రెడ్డినగర్ బిజెపి శ్రేణులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసికింద్రాబాద్ ఇంపిరియల్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ 11 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన, వికసిత్ భారత్ అమృత కాలం పేదల సంక్షేమ మార్గంలో సేవా సుపరిపాలనలతో జరిగిన అభివృద్ధి దౌత్య రంగాలలో సాధించిన ఘన విజయాలు, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారిలో చేసిన అభివృద్ధిగురించి నిర్వహించిన సంకల్ప సభ కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షులు విష్ణువర్దన్‌రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ 11 ఏండ్ల నరేంద్రమోదీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, 11 ఏండ్ల లో భారత్‌ను వికసిత్‌భారత్ అమృత కాలంగా పేదల సంక్షేమ ప్రభుత్వంగా తీర్చి దిద్దారన్నారు. మోదీ సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి దౌత్య రంగాలలో ఘన విజయాలు సాధించారని తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు నిలయం మూసాపేట్ సర్కిల్

- అంతస్తుకో రేటు లేకుంటే అంతం చేసుడే
- అడిగినంత ఇస్తే ఆ పక్కకే రాని అవినీతి అధికారులు
- యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులు


కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని ప్లాట్ నెంబర్ 168 అక్రమంగా నిర్మిస్తున్న సెల్లార్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలోని అవినీతి అధికారులు అక్రమ నిర్మాణదారుల నుండి యదేచ్ఛగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు స్థానిక ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ నిర్మాణం చేపడితే అవినీతి అధికారులకు పంటపండినట్లేయని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. చట్టంలోని లొసుగులను అనుకూలంగా మలుచుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తుంది. అధికారులకు అందాల్సినవి అందిస్తే ఎన్ని అంతస్తులనైనా నిర్భయంగా కట్టుకోవచ్చనే అభయాన్ని అక్రమ నిర్మాణదారులకు అవినీతి అధికారులే కల్పిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించకుండా అధికారులు బేరసారాలకు దిగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతిఅధికారులు బిల్డర్ల నుండి లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మూసాపేట్ టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా అవినీతిమయంలో కూరుకుపోయింది.


ఎస్ ఎస్ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణదారుడు

**లికెపిహెచ్‌బి కాలనీ, బాలాజీ నగర్‌లలో...**

కెపిహెచ్ బి కాలనీ, బాలాజీ నగర్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలను పట్టించుకునే అధికారి కరువయ్యాడు. కెపిహెచ్ బి కాలనీ పరిధిలోని ఎస్.ఎస్ కాలనీ, గోపాలరావు నగర్, వసంత నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్, 5, 6,7,9 పేస్ లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని 1,2,3,4, రోడ్ నెంబర్లలో అంజయ్య నగర్, 15వ పేస్ సెల్లార్లతో కూడిన అక్రమ నిర్మాణాలు, భారీ షెడ్లు యథేచ్ఛగా సాగుతున్నా బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. స్థానికులు పలు సార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. అక్రమ నిర్మాణం పై ఫిర్యాదులు వస్తే, ఉన్నతాధికారులు అక్రమ నియమాలను కూల్చివేయాలని ఆదేశాలు ఇస్తే తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణదారులు అధికారులకు కాసులు చెల్లించి మళ్లీ నిర్మాణాలు పూర్తి చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా భారీ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు, సామాజికవేత్తలు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బాలాజీ నగర్ డివిజన్‌లో ప్లాట్ నెంబర్ 311లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

**వసూళ్లకోసమే తనిఖీలు:** అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాలు సర్కిల్లో తనిఖీలు చేపడతారు. కాలనీలు, బస్తీల్లో పర్యటిస్తూ అక్రమ నిర్మాణాలు కనిపిస్తే జోనల్ కమిషనర్‌కు తెలియజేయాలి. ఆ తర్వాత వాటిపై చర్యలు తీసుకోవాలి. కానీ ఈ బృందాల్లోని కొందరు న్యాక్ ఇంజినీర్లు అక్రమ నిర్మాణదారులను భయపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి సిబ్బందిని ప్రసన్నం చేసుకుంటే అక్రమ నిర్మాణం గురించి ఉన్నతాధికారి దృష్టికి వెళ్లదనే దృఢనమ్మకంతో అక్రమ నిర్మాణదారులు కిందిస్థాయి సిబ్బంది అడిగినంత ముట్టు చెప్పుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ అవినీతి అధికారులు పై చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


కేపీహెచ్బీ ఎస్ఎస్ కాలనీ నిర్మిస్తున్న భవనం

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సి.ఎం.డి. నందమూరి బాలకృష్ణకు చెక్కును అందజేసిన పుచ్చకాయల చంద్రమౌళి-శైలజ బోపన ప్రవీణ్‌లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించి, 25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆదివారం ఏన్టీఆర్ అభిమానులు ఉడుతభక్తిగా ఆసుపత్రి సి.ఎం.డి, సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటి చెప్పారు. ఏన్టీఆర్ అభిమానులు అయిన పుచ్చకాయల చంద్రమౌళి, శైలజ బోపన ప్రవీణ్‌లు ప్రత్యేకంగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికివెళ్ళి ఆసుపత్రి సి.ఎం.డి. నందమూరి బాలకృష్ణకు ప్రత్యేకంగా రూ.25 వేల చెక్కును అందజేసి,మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా దాతలందరికి సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా దాతలను అభినందించారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చెక్కులు అందించి వారిలో పుచ్చకాయల చంద్రమౌళి (రూ. 25వేలు),బొప్పన ప్రవీణ్‌కుమార్ (రూ. 10వేలు),ఆర్.ఎస్. శైలజ (రూ. 10వేలు),తురగా సూర్యారావు (రూ. 10వేలు),పి. రవిచంద్ర (రూ. 10వేలు)లందరు క్యాన్సర్ ఆసుపత్రి రోగులకు అందిస్తున్న సేవలకు స్పందించి,వారందరు తమవంతు బాధ్యతగా మానవత్వంతో స్పందించి, బసవతారకంక్యాన్సర్ ఆసుపత్రి సి.ఎం.డి.,సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు అందించినందుకు తనవంతు బాధ్యతగా,దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టి.డి.పి.జాతీయ యువ నేత దశరథ్ చెప్పారు.


## ప్రజల మన్ననలు చూడగొన్న నాయకుడు మాజీ కార్పొరేటర్ ఆగం పాండు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ ఉన్న నాయకుడు, నిరుపేదలకు అర్హులైన వారికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందజేస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న నాయకుడు బాచుపల్లి మాజీ సర్పంచ్, మాజీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ ఆగం పాండు. ఆదివారం మాజీ కార్పొరేటర్ ఆగం పాండు జన్మదినం సందర్భంగా అభిమానులు పార్టీ శ్రేణులు నాయకుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, పార్టీ శ్రేణులు ఆగం పాండును శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.



## మున్నూరు కాపు పటేల్స్ సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

### కొండ దేవయ్య పటేల్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : మున్నూరు కాపు పటేల్స్ సంఘం బలోపేతానికి కృషి చేస్తూనే ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనందించాలని, పటేల్స్ సంఘం సభ్యులు సామాజిక సేవ చేయడంలో ముందుండాలని రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ సూచించారు. ఆదివారం చంద్రగిరి సత్యనారాయణ అలియాస్ సతీష్ కి కొండ దేవయ్య పటేల్ ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు కొండ దేవయ్య పటేల్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం అభివృద్ధికి తన వంతు సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# కమలానగర్ వాసుల రిజిస్ట్రేషన్లపై విధించిన స్టేటస్ కో ఎత్తివేసిన ఆర్డీవో

## సమస్య తీర్చిన మధుయాష్కికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:కొంతమంది వ్యక్తులు వేసిన కేసుల కారణంగా సాహెబ్‌నగర్ సర్వేనెంబర్ 2 నుంచి 8 వరకు స్టేటస్ కో విధిస్తూ కొన్ని నెలల కిందట ఇబ్రాహింపట్నం ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సర్వేనెంబర్ల పరిధిలోని కమలానగర్, ఆంధ్రకేసరినగర్ కాలనీలలో రిజిస్ట్రేషన్‌లు నిలిపిపోయాయి. దీంతో ఆ కాలనీలలో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఆంధోళనకు గురయ్యారు. ఈ క్రమంలో కాలనీల ప్రజలందరూ టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ ను ఆశ్రయించారు. రిజిస్ట్రేషన్ల నిలిపి వేతతో తాము తీవ్ర ఆంధోళన గురవుతున్నామని న్యాయం చేయాలని కోరారు. ఈనెల 9న కమలానగర్ కాలనీని సందర్శించిన మధు యాష్కి కాలనీ వాసులు అందరింతో సమావేశమై సమస్య తెలుసుకున్నారు. వారందరి ముందే మదు యాష్కి ఇబ్రాహింపట్నం ఆర్డీవో అనంతరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఎప్పుడో 40 ఏళ్ల కిందట చేసిన లే అవుట్ లో ప్లాట్లు కొనుక్కొని ఇండ్లు నిర్మించుకొని ఉంటున్న వారిని కాదని తమ స్థలాలు అంటు ప్రైవేట వ్యక్తులు కేసులు వేస్తే ఎలా స్టేటస్ కో ఇస్తారని ప్రశ్నించారు. తాను కూడా న్యాయవాదినని హై కోర్టు ఉత్తర్వులు లేకుండా స్టేటస్ కో విధించడం తగదని న్యాయపరమైన విషయాలను ఆర్డీవోకు వివరించారు. స్పందించిన ఆర్డీఓ కూడా రిజిస్ట్రేషన్‌లపై స్టేటస్ కో ఎత్తివేసేలా వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని మధు యాష్కికి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ల నిలుపుదలపై స్టేటస్ కో ఎత్తివేస్తు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలాయానికి ఉత్తర్వుల కాపీని పంపారు. తమ సమస్యపై తక్షణం స్పందించి రిజిస్ట్రేషన్ లపై స్టేటస్ కో ను ఎత్తి వేయించిన మధుయాష్కి కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైదేహినగర్ నార్త్ కాలనీలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, కాలనీ వాసులు

## అభివృద్ధికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలో సాయిబాబా దేవాలయం వెనుక వైపున ఉన్న ముఖ ద్వారం రోడ్డులో కాంక్రీట్ సిమెంట్ పనులు యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి వైదేహినగర్ నార్త్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాంక్రీట్ సిమెంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ సాయిబాబా దేవాలయం రోడ్డులో రోడ్డు నిర్మాణం కొరకు ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించిన తెలంగాణ ప్రభుత్వానికి, నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి, జోనల్ కమీషనర్ కు, సహకరించిన బిఆర్‌ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి వైదేహినగర్ నార్త్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తనపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ



కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు రాజేందర్‌రెడ్డి, నాగరాజు, ప్రసాదు, రామనాథరెడ్డి, మూర్తి, సురేష్‌బాబు, ఆదిత్య, లక్ష్మణరావు, రామిరెడ్డి, మునీశ్వరరావు, బ్రహ్మరెడ్డి, మహేష్, శ్రీహరి, ఏడుకొండలు, వేణుగోపాల్‌రెడ్డి, సాయినాద్, రాములు, మోహన్‌కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

# మీర్జాలగూడలో..పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభం

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు మా కృతజ్ఞతలు : కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ చిన్మయ స్కూల్ మార్గ్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మంజూరైన రూ 14 లక్షల నిధులతో చేపట్టబోయే పార్క్ ప్రహరీ గోడ, గేట్ నిర్మాణ పనులను శనివా రం ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు డు సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీ లోని ఈ పార్కు స్థలం కొందరు వ్యక్తులు కబ్జాకు యత్నించారని, దీనిని తాము అడ్డుకున్నామ ని చెప్పారు. పార్క్ స్థల పరిరక్షణ కోసం తాము మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దగ్గరకు వెళ్లి, ప్రహరీ గోడ, గేట్ నిర్మాణ పనులకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనికి మైనంపల్లి హన్మంతరావు సానుకూ లంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారన్నారు. ఆయన సహాకారంతో, పార్క్ స్థలం పరిరక్షణ కోసం ప్రహరీ గోడ, గేట్ నిర్మాణానికి రూ 14 లక్షలు మంజూరైనాయని నేడు పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. తమ కాలనీలో పార్క్ స్థలం పరిరక్షణకు, అభివృద్ధికి సహకరించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావుకు కాలనీవాసులు అందరి తరుపున ఆయ న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్, డానియల్, రామ్ నాథ్, కమి టీ సభ్యులు రమేష్, శ్రీనివాస్, బాలాజీ,శ్రీరామ్ యాదవ్, ఆరోక్య స్వామి, అఖిల్, మల్లికార్జున్, మోహిత్,కాలనీ వాసులు మాధవి, సురేందర్, చిన్ని కృష్ణ, మల్లేష్, ముఖేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# పెనుబల్లి వృద్ధుడు నిమ్స్ హాస్పిటల్ సమీపంలో అదృశ్యం

## కుటుంబ సభ్యుల ఆందోళన

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖమ్మం జిల్లా, లింగగూడెం మండలం, పెనుబల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు మంచల కోటయ్య (వయస్సు 70) తన కూతురి వైద్యం కోసం వచ్చి మంగళవారం నుండి హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ సమీపంలో అదృశ్యమయ్యారు. తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆయన చిన్న కుమార్తె రాణి చికిత్స కోసం పంజాగుట్టలోని హాస్పిటల్‌లో అడ్మిట్ కావడంతో, ఆయన భార్యతో కలిసి ఆమెను చూసేందుకు జూన్ 17వ తేదీన హైదరాబాద్ వచ్చారు.తాత్కాలికంగా హాస్పిటల్ సమీపంలోని ఓ లాడ్జ్‌లో నివాసం ఉంటూ, రోజూ హాస్పిటల్‌కు వెళుతూ వచ్చేవారు. ఇదే క్రమంలో, జూన్ 22న మధ్యాహ్నం కోటయ్య తన అల్లుడు సీతారాములుతో కలిసి భోజనం చేయడానికి హాస్పిటల్‌కు వెళ్లారు. భోజనం అనంతరం అల్లుడు ఒంటరిగా తిరిగి వచ్చి, "మామయ్య తిన్న తర్వాత వెంటనే బయటకు వెళ్లారు" అని కుటుంబ సభ్యులకు తెలిపాడు. అయితే అప్పటి నుండి కోటయ్య ఆచూకీ కనిపించకుండా పోయింది.వారిని హాస్పిటల్ పరిసరాలు, బస్ స్టేషన్లు, లాడ్జ్‌లు, మల్టీపార్కింగ్ ఏరియా తదితర ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది శోధించినప్పటికీ అతని ఆచూకీ దొరకలేదు. ఈ నేపథ్యంలో, కుటుంబ సభ్యులు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు .కోటయ్య ఆ చూకీ గురించి



ఎవరి కైనా సమాచారం ఉంటే, పంజాగుట్ట పోలీసులను సంప్రదించాలంటూ కుటుంబ సభ్యులు విన్నవిస్తున్నారు.

# వేడుక



యోగా డే వేడుకల్లో బీజేపీ రాష్ట్ర మహిళామోర్చా మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి పాల్గొన్నారు **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# సత్కారం




సరస్వతీ శిశుమందిర్‌పూర్వ ఉపాధ్యాయుడు యోగా గురువు సరికొండ కోటంరాజును సమాజసేవకుడు ,గాయకుడు సంజయ్‌ఇందారం ఆత్మీయంగా సత్కరించారు. ఈ గురువు తనకు బాల్యం చదువు నేర్పిన గురువని ,గురువును గౌరవించుకోవడం తనకు గర్వకారణంగా ఉందని సంజయ్ భరద్వాజ్ అన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## రోడ్లపై చెత్తను పారేయవద్దు : ఏఎంహెచ్‌ఓ మంజుల



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోడ్లపై చెత్తను పారవేయకుండా ప్రజలు తమ ఇళ్ళలోని చెత్తను జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని మల్కాజిగిరి ఏఎంహెచ్ ఓ మంజుల సూచించారు. శనివారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధిలోని సాధుల్లా నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ... గత కొంత కాలంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడం లేదని, తద్వారా దుర్వాసన, దోమల బెడద పెరగడమే కాకుండా, పరిసరాలు అపరిశుభ్రం గా దర్శనమిస్తున్నాయని తగిన చర్యలు తీసుకోవాలన్నారు కనీసం వారానికి రెండు సార్లు క్లీనింగ్ చేయించాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అమీనుద్దీన్, ఇర్షాద్, రాజా, గౌస్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పుట్టిన రోజు పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన యుసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ జి. సంజయ్ గౌడ్. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# సఫ్దార్‌నగర్ 'ఇ' బ్లాక్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

- డ్రైనేజీ లేక బస్తీలో ప్రజలు ఇబ్బందులు ● తాగునీటి సమస్యతో ఇక్కట్లు ● గతుకుల రోడ్లతో నానా అవస్థలు
- సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తా ● కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్, 'ఇ' బ్లాక్‌లో స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. బస్తీలో ఉన్న సమస్యలను అక్కడ ప్రజలు కార్పొరేటర్‌కు వివరించారు. భూగర్భడ్రైనేజీలేక రోడ్లపై మురుగునీరు చేరడంతో విపరీతమైన దోమలు, ఈగతలతో ప్రజలు తీవ్ర అవస్తలు పడుతున్నామని అక్కడ ప్రజలు వాపోతున్నారు. తాగునీరు పైపులు వేసి వదిలేసారని, సుమారుగా నాలుగు సంవత్సరాలుగా తాగు నీరు లేక అవస్తలు పడుతున్నామని తెలిపారు. బిల్డింగ్‌లు కట్టుకున్నామని కానీ కరెంటు మీటర్లు ఇవ్వడం లేదని కార్పొరేటర్‌కు తెలిపారు. కరెంటు మీటర్లు ఇప్పించాలని కార్పొరేటర్‌ను కోరారు. సరైన రోడ్లు లేవని గతుకుల రోడ్లతో తవ్ర అవస్తలు పడుతున్నారని అన్నారు. కరెంటు తీగలు వేలాడుతన్నాయని, స్తంబాలు, ట్రాన్స్ఫార్మర్‌లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ స్పందిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో సమస్యలన్నీ తొందరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ జాకీ, టీజీఎస్‌పిడిసిఎల్ ఎఈ బీమలింగప్ప, లైన్‌మేన్ నాగరాజు బీఆర్‌ఎస్ నాయకులు బస్తీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, విక్రం, జోగరావు, లోకేష్, వెంకటేష్, శంకర్, నారాయణ, హేమంత్, రాజు, విజయ, షానవాజ్, రిజ్వాన్, ఫరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారుతీ నగర్ కాలనీలో నెలకున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మోనార్ భాగ్యా నంద్ ఆధ్వర్యంలో ఈస్ట్ మారుతీ నగర్ కాలనీ అధ్యక్షుడు కుమార్ తదితరులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని డీఈ మహేష్, ఏఈ మధురిమలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు నర్సింగ్ రావు, సుధాకర్,సాయికుమార్, కోటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకుడు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో భారతదేశ పతాన్ని ఉన్నత శిఖరంలో నిలిపిన నేత మోడీ

**– గత 11 యేండ్లలో దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట – మనమంతా మోదీకి తోడుగా నిలువాలని బీజేపి పార్టీ నేతలు పిలుపు**



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. దేశ రక్షణకు పెద్ద పీట వేస్తు భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు నడిపిస్తు అలాగే ప్రతీ కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్న తలంపుతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేస్తున్న కృషికి మనమంతా తోడుగా నిలువాల్సిన అవసరముందని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని ప్రేంనగర్ కూడలిలో శనివారం సాయంత్రం బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవన్గం ఎస్సీ మోర్చ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అబయ్ పాటిల్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కాంగ్రేస్, తెలంగాణలో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీలు స్కామ్‌లతో తమ ఖజానా నింపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మంచి పని ఏంటో ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. కాంగ్రేస్, బీఆర్ఎస్ అనుసరిస్తున్న కుటుంబ పార్టీ విధానాన్ని బీజేపి ఎన్నడూ ప్రొత్సహించలేదని స్పష్టం చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కోట్ల మందికి ఇంటింటికి వంట గ్యాస్, టాయిలేట్స్ సౌకర్యం కల్పించడం, బేటీ బచావ్ – బేటీ పడావ్, జన్ ధన్ యోజన, పీఎం ముద్రా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన లాంటి అనేక జనరంజక పథకాలు ప్రవేశపెట్టి కోట్ల కుటంబాలలో వెలుగులు నింప్పారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బాంగారు శృతి, చంద్ర శేఖర్ తివారి మాట్లాడుతూ ఎంత మంది పోరాటాలు చేసినా కాలేనిది మోదీ చేసి చూపించారు. మహిళలకు 33 శాతం బిల్లు ఆమోదంకు కృషి చేయడం అలాగే ట్రిపుల్ తలాక్ బిల్లుతో ముస్లీం అక్కచెల్లల జీవితాల్లో వెలుగులు నింప్పారు. నేడు 182 దేశాలు యోగాను అనుసరిస్తున్న సందర్భం చూస్తుంటే వారికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుంది. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహాకారంగా ప్రతీ వక్కరు ఒక్క మొక్క నాటాలని సూచిస్తు ఎల్లప్పుడు అభివృద్ధి, ప్రజల సంక్షేమానకి కృషి చేస్తున్న బీజేపీ పార్టీ బలోపేతానికి తోడుగా నిలువాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆహుతులు ప్రేంనగర్ చౌరస్తాలోగల అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలతో నివాళులు అర్పించి అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు, కంటెస్టెడ్ ఎమ్మేల్యే అభ్యర్ధి లంకాల దీపక్ రెడ్డి, నేతలు అట్లూరి రామకృష్ణ, బంగారు ప్రశాంత్, కుంబాల గంగ రాజు, ప్రేం కుమార్, రాందారి బాబు, కొలను సత్యనారాయణ, దర్శనం నాగేష్ , కొత్త వెంకటేష్ , చంద్ర మోహన్,రాజేష్ , విజయ్, గణేష్ , శ్రీనివాస్ యావవ్, దుర్గా రాజ్, మల్లేష్ , దీపక్, మహిళా నేతలు డా.గాయత్రి, సునిత, ప్రసన్న, రీణా, మాతృశ్రీ తదితరలు పాల్గొన్నారు.

# ఆహార ప్రియులకు చక్కని వంటకాలను అందిస్తామంటున్న అమోఘాస్ కిచెన్



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎంత సంపాదించినా జానెడు పొట్ట కోసం... కోటి విద్యలు కూటి కొరకే అని అంటుంటారు. అయితే, ఇప్పుడున్న హడావిడిలో భోజన ప్రియులకు పసందైన ఆహారం లభించడం కొద్దిగా కష్టమైన విషయమే. అందుకే ఆహార ప్రియులకు చక్కని వంటకాలను అందిస్తామంటూ అమోఘాస్ కిచెన్ ముందుకు వచ్చింది. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమోఘాస్ కిచెన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతమైన ఆహారని ప్రజలకు అందించి వారి మన్నన్నలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, ప్రణీత్ గ్రూప్ చైర్మన్ నరేంద్ర కామరాజు, నాయకులు శ్రీశైలం, రవి, మల్లేష్, బిక్షపతి, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్‌లో ఘనంగా బొడ్రాయి మూడవ వార్షికోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: సరూర్నగర్ లో బొడ్రాయి మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం భోజనం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై జిల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అశ్విని కుమార్, శంకర్ యాదవ్, వెంకటేష్, నరేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఆలియా మోడల్ స్కూల్ ప్రాంగణంలో యాంటీ డ్రగ్ ఆవేర్‌నెస్ కార్యక్రమం



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్: హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఆధ్వర్యంలో గన్‌ఫౌండ్రిలోని ప్రభుత్వ అలియా మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఆవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. డేనియల్ పాల్గొని యాంటీ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని,డ్రగ్స్ మహమ్మారిపట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సి. వేంకటరాములు, ఏ.ఎస్.ఐ. వి.ఆర్.సుబ్బారావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కొంపల్లి మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రూ.21,60,500 విలువ గల 56 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వివేకానంద లబ్ధిదారులకు అందజేశారు. డివిజన్ల వారీగా... 125 డివిజన్ కు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు రూ.4,30,000 రూపాయలు, 127 డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు 4,51,500 రూపాయలు అందజేశారు. 127 డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు 4,51,500 రూపాయలు అందజేశారు. 128 డివిజన్ కు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు సుమారు 2,89,500 రూపాయలు పంపిణీ చేసారు. 131 డివిజన్ కు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సుమారు 1,60,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేశారు.132 డివిజన్ కు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సుమారు 1,67,500 రూపాయలు పంపిణీ చేశారు. నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 17 మంది లబ్ధిదారులు 6,62,000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరపున ఈ సాయం ఎంతో అవసరమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయరామి రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, నవాబ్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్ బైగ్, మూసాఖాన్, శివ నాయక్, ఖుర్షీదా బేగం, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు కార్తీక్ గౌడ్, సుధాకర్, గౌస్, షకీల్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ప్రభాకర్ గుప్త, శేఖర్ రావు, బసవరాజు, సంపత్ మాధవ్ రెడ్డి, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సంపత్ గౌడ్, యేసు, నదీమ్, విజయ్ హరీష్,బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియో గీతాంజలిలో ఘనంగా యోగా ఉత్సవాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆరోగ్యకరమైన జీవితానికి మూలస్తంభమైన యోగా ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలనే లక్ష్యంతో నియో గీతాంజలి విద్యాసంస్థల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తమ స్కూల్ ఆటస్థలంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, వివిధ యోగాసనాల ప్రాధాన్యతపై శాస్త్రీయంగా అవగాహన కల్పించడమే కాకుండా, శ్వాస - ఉచ్ఛ్వాస,నిశ్వాసల నియంత్రణ ద్వారా మనిషి శరీరాన్ని మరియు మనస్సును ఎలా క్రమబద్ధీకరించుకోవచ్చో ప్రాక్టికల్ డెమోలతో వివరిస్తూ ఉపాధ్యాయులు మార్గనిర్దేశనం చేశారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రాణాయామం, యోగాసనాలను ఏకాగ్రతతో చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ సురేష్ , అకడమిక్ డైరెక్టర్ రమాదేవి పేర్ని , ప్రిన్సిపాల్ రఘుబాల పసుపులేటి , ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కళ్యాం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. అమెరికాలోని బర్లింగ్టన్ స్టేట్ యూనివర్శిటీ ఇటీవల సంఘ సేవకులు, విద్యుత్ శాఖ అధికారి కళ్యాం శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్ అందజేసి సన్మానిచింది. ఈ మేరకు మైత్రి వాకర్స్ అసోసియేషన్ రాజీవ్‌నగర్ వారు అలాగే కళ్యాణ్‌నగర్ వెంచర్ 3 కమిటీ ఆద్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగం ఉందికదా నాకేంటి అనుకోకుండా తమ వద్దకు సమస్యలతో వచ్చిన వారికి తన వంతు సహాయం చేయడంతోపాటు ప్రతీ సామాజికి సేవలో పాలు పంచుకోవడం శ్రీనివాస్ రెడ్డికి ముందునుంచి అలవాటుగా మారిపోయింది. పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదానాలు అలాగే మూగ జీవులైన కుక్కలకు అహారం అందజేయడం ఎంతో పుణ్య కార్యక్రమం. ఈ మేరకు ఆయన అందజేస్తున్న సేవలను గుర్తుంచి నేడు డాక్టరేట్‌తో సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సమ్మెట గాంధీ, మైత్రి వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రమాయన్, రంగారెడ్డి, కాసు శ్రీనివాస్, మంగరాజు, రమేష్ , వెంకటేశ్వరరావు, ప్రమోద్, పోలి రెడ్డి, కళ్యాణ్‌నగర్ కమిటీ అధ్యక్ష్యులు నర్సింహారావు, సభ్యులు రాజశేఖర్, వీర రాఘవ చౌదరి, పరకాల మీన, వీరేందర్ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అబ్దుల్లాపురమేట్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ :స్థానిక శ్రీ చైతన్య స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. నాగరాజు మాట్లాడుతూ యోగ సాధన దినచర్యలో భాగం కావాలని, విద్యార్థి దశనుండి యోగ ని దిన చర్యలో భాగం చేసుకోవాలన్నారు, శారీరక, దృష్టి సామార్థ్యాన్నిపెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం అవసరమని అన్నారు. అష్టాంగ యోగ మార్గాలను ప్రతి వ్యక్తి సాధన చేయాలని, యోగా దినచర్యలో భాగం కావాలని, యోగ విద్యను ఆచరించడం వల్ల వ్యక్తితో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శ్రీ చైతన్య పాఠశాలలో యోగ పట్యాంశంలో భాగమని , విద్యార్థులు పాఠశాలలో క్రమంగా యోగ సాధన చేస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అష్టాంగ యోగ మార్గాలను పాటించే విధానాన్ని, సూర్యనమస్కారాల ఉపయోగాన్ని, క్రియలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలను ప్రదర్శించారు .ఈ కార్యక్రంలో ముఖ్య అథిలుగా పాల్గొన్న ఏ.జి.ఎం కాశిమ్ అలీ , కోఆర్డినేటర్స్ , రమేష్, తులసి, మహాలక్ష్మి,ముఖ్య అతిధిలుగా విచ్చేసిన లష్కార్గుడా గ్రామపంచాయతీ సెక్రటరీ బాబితా, టెక్నీకల్ అసిస్టెంట్ పద్మ, కారోబార్ రాములు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ జంగం విద్యార్థులను అభినందించి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రం లో డీన్ . శ్రీకాంత్, ప్రైమరీ ఇంచార్జి అనూష, ప్రీ ప్రైమరీ ఇంచార్జి మనీషా , బోధన , బోధనేత సిబ్బంది పాల్గొని యోగ సాధన చేసారు,ఇందులో భాగంగా శ్రీ చైతన్య స్కూల్స్ ఛైర్మెన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు , డైరెక్టర్ శ్రీ విధ్యగారు, విద్యార్థులకు అభినందించి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

# జంతు ప్రేమికుడు-సంఘ సేవకుడు త్రిమూర్తి పిళ్లైయ్‌ను అభినందించిన హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జి ,మేజర్‌న్యూస్ః నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో జంతు ప్రేమికుడు,సంఘ సేవకుడు వికలాంగుడు అయిన త్రిమూర్తి పిళ్లైయ్ మెకానిక్ దుకాణాన్ని హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం ఆదివారం సందర్శించి,మూగ జంతువులకు అందిస్తున్న సేవలపట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక, ప్రత్యేకంగా త్రిమూర్తి పిళ్లైయ్‌ను ప్రత్యేకంగా అభినందించడమేగాక, వికలాంగుడుగా ఉండి, మెకానిక్ వృత్తిలో రాణించి, తనతోపాటు ఇతరులకుకూడ ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం త్రిమూర్తి పిళ్లైయ్ మాట్లాడుతూ తాను గత కొన్ని దశాబ్దాలుగా మూగ జంతువులు అయిన పక్షులకు,గద్దలకు ఆహారాన్ని అందజేస్తున్నట్లు,కోతులకు,ఆవులకుకూడా ఆహారాన్ని అందజేస్తుంటానని,తాను సంపాదించిన సంపాదనలోనే కొంతమేరకు మూగ ప్రాణుల ఆకలిని తీర్చేందుకు తాను గత కొన్ని దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నానని ఆయన చెప్పారు. తనకు మూగ ప్రాణులంటే ఎంతో ప్రాణమని,అందుకే తాను మూగ ప్రాణులకు నిత్యం ఆహారాన్ని,తాగునీటిని సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన మెకానిక్ షెడ్‌కు హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంగారు వచ్చినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు త్రిమూర్తి పిళ్లైయ్ తెలిపారు.

## కంపెనీ మాజీ యాజమాని కార్యాలయానికే కన్నంవేసిన నిందితుడిని అరెస్టు చేసిన బేగంపేట్ పోలీసులు-నార్త్ జోన్ క్రైమ్ టీమ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కంపెనీలో పనిచేస్తున్న వ్యక్తి ప్రవర్తన సరిగ్గా లేకపోవడం, కంపెనీ యాజమాని, అతన్ని విధులనుంచి తొలగించడంతో, యాజమానిమీద కక్ష పెట్టుకుని,ఏకంగా కంపెనీ కార్యాలయంలోగల బీరువాలోనున్న రూ. 46.4లక్షల నగదు డబ్బును గొడ్రేజ్ తాళాన్ని విరగ్గొట్టిన నిందితుని బేగంపేట్ పోలీసులు,నార్త్ జోన్ క్రైమ్ టీమ్ పోలీసులు సంయుక్తంగా సి.సి.కెమెరాలద్వారా నిందితుడిని కేవలం ఆరు గంటల్లోనే చోరీ కేసును ఛేధించినట్లు నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమె వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని సరాయ్ లోని పూర్‌లీ ప్రాంతానికి చెందిన గిరిధరి సింగ్ (28),బాధితుడి కంపెనీలో మూడేళ్ళపాటు ఎంతో నమ్మకంతో విధులు నిర్వహించేవాడని, గత ఆరు నెలల క్రితం కంపెనీవారు అతని సత్ ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో,అతన్ని విధులనుంచి తొలగించడం జరిగిందన్నారు. బాధితుడి కంపెనీ క్యాబిన్‌లో నగదు డబ్బులు ఉన్న విషయం తెలుసుకున్న ఈ నిందితుడు గోద్రేజ్ తాళాన్ని ఎంతో చాకచక్యంగా విరగ్గొట్టి బీరువాలోనున్న రూ46లక్షల నగదును దొంగిలించి పరారీ అయ్యాడని,జరిగిన చోరీకి సంబంధించిన కంపెనీ తరపున బాధితుడు నేరుగా బేగంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదును స్వీకరించిన తమ పోలీసులు ప్రత్యేకంగా నిందితుడికోసం అన్ని సి.సి. కెమెరాలను సమీక్షి ంచి, నిందితుడు సికింద్రాబాద్ నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మధ్యప్రదేశ్‌కు చోరి సొత్తుతో వెళ్ళుతుండగా, ఆదిలాబాద్ పోలీసులకు పూర్తి సమాచారం అందించడంతో, మధ్యప్రదేశ్ బార్డర్ పోలీసులు అతన్ని అడ్డుకోవడంతో, నిందితుడిని తమ పోలీసులు అరెస్టుచేసి, అతనివద్దనుంచి రూ.46లక్షల నగదు డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. పి. ఆశోక్,బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. పి. గోపాలకృష్ణ మూర్తి,ఇన్‌స్పెక్టర్ బి. ప్రసాద్‌రావు, డి.ఐ. జి. శ్రీనివాస్,ఎస్.ఐ.టి. శ్రీధర్,నార్త్‌జోన్ క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

సైదాబాద్ : భవనం పై నుంచి దూకి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం సైదాబాద్ లోకయుక్త కాలనీ లోని నయాగరా అపార్ట్మెంట్లో రెండవ అంతస్తులో కుటుంబంతో కలిసి నివసించే వేణుగోపాల్ రెడ్డి జువెనల్ శాఖలో విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్ అయ్యారు శనివారం సాయంత్రం అపార్ట్మెంట్ నుంచి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



**నూతన కెమెరాలను ప్రారంభించిన కార్పొరేటర్**

**ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం : సిఐ వెంకటరెడ్డి**

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, అల్లాపూర్ సిఐ వెంకటరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీకెమెరాలు ప్రజల భద్రతకు ఎంతో తోడ్పడతాయని, ఈ కెమెరాలతో కాలనీలో ఏ సంఘటన జరిగినా ఇట్టే వేగంగా పట్టుకోవచ్చని అన్నారు. సిఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. కాలనీలో వృద్ధులు, పిల్లలు, మహిళల రక్షణకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అలాగే శ్రీ వివేకానంద నగర్‌ను ప్రతి కాలనీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివినగర్ అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస్‌రావు, చెవ్వూరు మధుసుదనరావు, తుంగం శ్రీనివాసరావు, రోణంకి జగన్నాథం, రామకృష్ణ, బండారు ప్రసన్నాంజనేయులు, ఈదరాడ సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, సింహాచలం, శన్ముఖ రావు, సుందర శేషారావు, కొండం శ్రీనివాస్‌రెడ్డి, నవులూరి రోశయ్య, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.